ఫిర్యాదులను ఎప్పటికప్పుడు

పరిష్కరించాలి

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ప్రజావాణిలో అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

వనపర్తి టౌన్, మార్చి 17 ప్రభాతవార్త: ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య,ఆర్డివో సుబ్రహ్మణ్యంలతో కలిసి ప్రజల నుంచి అదనపు కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం ప్రజావాణికి మొత్తం 43 ఫిర్యాదులు వచ్చినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గద్వాల ప్రజావాణికి 30 దరఖాస్తులు

దరఖాస్తులను పరిశీలన చేస్తున్న కలెక్టర్ సంతోష్, అదనపు కలెక్టర్

గద్వాల, మార్చి 17 ప్రభాతవార్త : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయములోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 30 మంది తమ సమస్యల పరిష్కరం కోసం దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగరావు, ఆర్డిఓ శ్రీనివాసరావులతో కలసి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నారాయపేట ప్రజావాణికి 30 ఫిర్యాదులు

ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

నారాయణపేట టౌన్, మార్చి 17 ప్రభాతవార్త : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 30 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడి సంచిత్ గంగ్వార్,అదనపు కలెక్టర్ రెవిన్యూ బెంషాలం,ఆర్. డి. ఓ. రాంచందర్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



వనపర్తి మున్సిపాలిటీ కార్యాలయం (ఫైల్)

వ్యర్థాల టెండర్

'వ్యర్థమేనా'?..

- టెండర్ డబ్బులు చెల్లించనందుకు వాహనం సీజ్
- టెండర్ డబ్బులు చెల్లించకుంటే ఆర్ఆర్ ఆక్ట్ తప్పదా?..
- లక్షల్లో నష్టపోతున్న వనపర్తి మున్సిపాలిటీ..
- నామ మాత్రపు వసూళ్లు ఎవరి ఖాతాలోకి ?..
- కొత్త టెండర్లు ఎప్పుడో!!..



మున్సిపల్ అధికారులు సీజ్ చేసిన చికెన్ వ్యర్థాలను తరలించే వాహనం

వనపర్తి క్రైమ్, మార్చి 17 ప్రభాతవార్త : వనపర్తి మున్సిపాలిటీ కేంద్రంలో చికెన్ వ్యర్థాలను సేకరించేందుకు గత ఏడాది పోటీపడి రూ.29 లక్షలకు టెండర్ దక్కించుకున్నారు. నేడు ఆ చికెన్ వ్యర్థాలకు విలువ లేకుండా పోయిందని ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వనపర్తి మున్సిపాలిటీలో ఎటువంటి టెండర్ ప్రక్రియ లేకుండా మున్సిపల్ అధికారులకు లంచాలు ముట్ట చెప్పి నామమాత్రంగా తక్కువ డబ్బులు చెల్లించి చికెన్ వ్యర్థాలను సేకరించుకుని సొమ్ము చేసుకున్నారు. గడిచిన కొంతకాలం తర్వాత చికెన్ వ్యర్థాలకు ఉన్న విలువ తెలుసుకొని వనపర్తిలో చికెన్ వ్యర్థాలను సేకరించుకునేందుకు పలువురు పోటీపడ్డారు. దీంతో మున్సిపల్ అధికారులు చికెన్ వ్యర్థాలకు ప్రత్యేకంగా 8 నెలల కాలానికి టెండర్ ప్రక్రియ ఏర్పాటు చేశారు. అట్టి టెండర్ ప్రక్రియలో పలువురు పోటీపడగా వనపర్తికి చెందిన ఒక వ్యక్తి రూ. 29 లక్షలకు దక్కించుకున్నారు. టెండర్ నిబంధనల ప్రకారం అడ్వాన్స్ నిమిత్తం చెల్లించాల్సిన డబ్బులు చెల్లించనందుకు అతనికి టెండర్లను రద్దు చేస్తూ రెండవ స్థానంలో ఉన్న మరో వ్యక్తికి అప్పగించారు. రాజకీయ పలుకుబడితో అతను టెండర్ నిబంధనలను పక్కన పెట్టి కేవలం రూ.10లక్షలు చెల్లించి చికెన్ వ్యర్థాలను సేకరించి సొమ్ము చేసుకున్నారు. గత ఏడు నెలలుగా చికెన్ వ్యర్థాలను సేకరిస్తూ లాభాలు గడిస్తున్నా మునిసిపాలిటీకి చెల్లించాల్సిన బకాయి దాదాపు రూ.19 లక్షలను చెల్లించకుండా నిర్లక్ష్యం వహించారు. దీంతో మున్సిపల్ అధికారులు ఆయనకు టెండర్‌లో పేర్కొన్న విధంగా డబ్బులు చెల్లించాలని పలుమార్లు నోటీసులు జారీ చేశారు. అయినప్పటికీ స్పందించక పోవడంతో గత 15 రోజుల క్రితం చికెన్ వ్యర్థాలను సేకరిస్తున్న వారి వాహనాన్ని సీజ్ చేసి మున్సిపా లిటీ కార్యాలయంలో ఉంచారు. మున్సిపాలిటీకి చెల్లించాల్సిన టెండర్ డబ్బులను చెల్లించి వాహ నాన్ని తీసుకెళ్లాలని లేదంటే ఆర్ఆర్ యాక్ట్ అమలు చేస్తామని మున్సిపల్ అధికారులు వెల్లడించారు. టెండర్ ఒప్పందం చేసుకున్న రెండవ వ్యక్తి కూడా డబ్బులు చెల్లించకపోవడంతో వారి వాహనాన్ని సీజ్ చేసిన అధికారులు తదుపరి చికెన్ వ్యర్థాలను సేకరించేందుకు ఎటువంటి ప్రకటనలు వెలువరచకుండా అధికారుల ఇష్టానుసారంగా మరో వ్యక్తికి అప్పగించారు. దీంతో చికెన్ వ్యర్థాలకు విలువ లేకుండా పోయిందని పలువురు ఆశ్చర్యానికి లోనవుతున్నారు. 8 నెలల పాటు చికెన్ వ్యర్థాలకు రూ.29 లక్షలు చెల్లించేందుకు అనగా నెలకు దాదాపు రూ.3లక్షల 50 వేలు చెల్లించేందుకు సిద్ధమైన వ్యక్తులు నేడు నామమాత్రపు చెల్లింపు లతో చికెన్ వ్యర్థాలను సేకరించడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది. చెత్త వ్యర్థాలను సేకరిస్తున్న వ్యక్తులు మున్సిపాలిటీలో ఎవరికి ఎంత చెల్లిస్తున్నారోనని అసలు వారు చెల్లించే డబ్బులు మున్సిపాలిటీ ఖాతాలోకి చేరుతున్నాయా లేదా పక్కదారి పడుతున్నాయా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మున్సిపాలిటీకి రావలసిన ఆదాయంలో భారీగా అవకతవకలు జరుగుతున్నా యని ఉన్నతాధికారులు స్పందించి చికెన్ వ్యర్థాల సేకరణకు త్వరితగతిన టెండర్ ప్రక్రియ ఏర్పాటు చేసి మున్సిపాలిటీకి ఆదాయం సమకూరే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

టెండర్ నిబంధనల ప్రకారం ఆర్ఆర్ యాక్ట్ అమలు చేస్తాం..

చికెన్ వ్యర్థాల సేకరణకు 8 నెలల కాలానికి రూ. 29 లక్షలు చెల్లిస్తామని ఒప్పందం చేసుకున్నారు. టెండర్ దక్కించుకున్న మొదట్లో కేవలం రూ.10 లక్షల చెల్లించారు. టెండర్ కాలం ఏడు నెలలు పూర్తి అయ్యింది మార్చి 31 తేదీ వరకు టెండర్ పూర్తి అవు తుంది. ఇంకా రూ.19లక్షల మున్సిపాలిటీకి చెల్లి చాల్సి ఉంది. డబ్బులు చెల్లించాలని పలుమార్లు నోటీసులు జారీ చేశాం. అయినప్పటికీ డబ్బులు చెల్లించకుండా చికెన్ వ్యర్థాలను సేకరిస్తున్నందుకు వాహనాన్ని సీజ్ చేశాము. ఒప్పందం ప్రకారం డబ్బులు చెల్లించని యెడల ఆర్ఆర్ యాక్ట్ అమలు చేస్తాం.. ప్రస్తుతం మరో వ్యక్తికి రోజువారిగా చికెన్ వ్యర్థాలను సేకరించేందుకు అనుమతులను ఇచ్చాము. త్వరలో చికెన్ వ్యర్థాలు సేకరించేందుకు టెండర్ ప్రక్రియను ప్రారంభిస్తాం.

కె.ఉమామహేశ్వర్ రెడ్డి,
ఇంచార్జ్ శానిటేషన్ ఇన్స్పెక్టర్

అడ్డంకిగా టీబీఎం భాగాల తొలగింపు..

- టన్నెల్లోకి మరోసారి కడవర్ డాగ్ స్క్వాడ్స్
- ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లోని డీ1, డీ2 ప్రదేశాల్లో సహాయక చర్యలు ముమ్మరం
- ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న కలెక్టర్ సంతోష్

సమీక్షలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 17, ప్రభాతవార్త; ఎస్ఎల్‌బీసీ సహాయక చర్యల్లో అడ్డంకిగా మారుతున్న టన్నెల్ బోరింగ్ మెషిన్ యొక్క భాగాలను తొలగించే పనులు కొనసాగిస్తూ, ఎస్కావేటర్, రెట్టింపు సహాయక బృందాలతో మట్టిని తొలగించే పనులు వేగవంతం చేస్తున్నారు. అదేవిధంగా బురద, నీటి తోడివేత పనులు కొనసాగుతున్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,సోమవారం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్ వద్ద నాగర్‌కర్నూల్ జిల్లాకలెక్టర్ బాదావత్ సంతోష్,జిల్లాఎస్పీ వైభవ్‌గైక్వాడ్ రఘునాథ్, సహాయక బృందాల ఉన్నతాధికారులతో సహాయక చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ఘటనలో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు సహాయక బృందాలు నిర్విరామంగా సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రమాదంలో చిక్కుకున్నవారు ఉన్న ప్రదేశంగా డి1,డి2 ప్రదేశాలను గుర్తించి సహాయక చర్యలు కొనసాగిస్తూ ఆ ప్రాంతాల్లో సహాయక చర్యలను మరింత వేగవంతం చేశామన్నారు. సహాయక చర్యల్లో అడ్డంకిగా మారుతున్న టన్నెల్ బోరింగ్ మెషిన్ యొక్క భాగాలను తొలగించే పనులు కొనసాగిస్తూ, ఎస్కావేటర్, రెట్టింపు సహాయక బృందాలతో మట్టిని తొలగించే పనులు వేగవంతం చేసినట్లు వివరించారు. ఎన్డీఆర్ఎఫ్,ఎస్డిఆర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ, ర్యాట్ హోల్ మైనర్స్ బృందాలు డి1, డి2 ప్రదేశాల్లో సహాయక చర్యలను వేగవంతం చేసినట్లు తెలియజేశారు. ప్రమాద ప్రదేశంలో నీటిని తొలగించేందుకు డివాటరింగ్ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని, సహాయక చర్యల్లో పాల్గొంటున్న బృందాలకు అవసరమైన అన్ని రకాల సామగ్రిని అందిస్తున్నట్లు, ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యల్లో పాల్గొనే సిబ్బంది భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయడంతోపాటు, సహాయక బృందాలకు అధికారులు తగిన సూచనలు అందిస్తున్నట్లు తెలిపారు. డి1, డి2 ప్రదేశాలను పరిశీలించేందుకు కడవర్ డాగ్ స్క్వాడ్స్ సోమవారం టన్నెల్లోకి వెళ్లినట్లు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్మీ,సింగరేణి మైన్స్ రెస్క్యూ టీమ్, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, ర్యాట్ హోల్ మైనర్స్,కడావర్ డాగ్స్, హైడ్రా, దక్షిణ మధ్య రైల్వే బృందాల అధికారులు పాల్గొన్నారు.

మా మామిడి తోట

- వనపర్తి జిల్లా మామిడి పంటకు ప్రసిద్ధి
- మామిడికాయకు రక్షణగా ఫ్రూట్ కవర్
- 82 వేల ఫ్రూట్ కవర్లు సప్లై
- 16 వేల ఎకరాలలో 7036 మంది రైతులు మామిడి సాగు

4

రైతుల ఆత్మహత్యలు రేవంత్ రెడ్డి

ప్రభుత్వానికి పట్టవా?

పెద్దగూడెం తండాలో ఎండిన వరి పంటలను పరిశీలిస్తున్న మాజీ మంత్రి

- 448 మంది రైతుల ఆత్మహత్యలు
- ప్రభుత్వం చేసిన హత్యలే
- ఎండిన పంటలను పరిశీలించి
- రైతులను ఓదార్చిన మాజీ మంత్రి
- సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి క్రైమ్,మార్చి 17 ప్రభాతవార్త: రైతులను కాపాడాలన్న చిత్తశుద్ధి కానీ స్పృహ కాని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి లేవని మాజీమంత్రి మండిపడ్డారు. సోమవారం పెద్దగూడెంతండాలో గిరిజన రైతు జూలనాయక్ వేసిన 3 ఎకరాల వరిపంట కరెంట్ కోతలతో సరియైన నీళ్ళు లేక ఎండిపోయిన పంటను పరిశీలించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిత్యం కెసిఆర్‌ను నిందించడం తప్ప రైతులను,ప్రజలను ఆదుకోవాలన్న జ్ఞానం ముఖ్యమంత్రికి లేదని రైతులు సాగునీళ్ళు లేక, కరెంట్ కోతలతో, రైతు బంధు రాక హరిగోస పెడుతున్నారన్నారు. ప్రభుత్వం 3 ఎకరాలకు రైతు బంధు ఇచ్చామని చెప్పడం బూటకమని ఇందుకు నిదర్శనం జులనాయక్ అని ప్రభుత్వం చెప్పిన లెక్కల ప్రకారం ఈరాష్ట్రంలో 3ఎకరాల భూమి ఉన్న రైతులు 10లక్షల మంది ఉన్నారని గతంలో కెసిఆర్ 10లక్షల మంది రైతులకు (3ఎకరాలు ఉన్న)67లక్షల 30వేల మందికి రైతు బంధు ఇచ్చారని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం 58 లక్షల మందికి రైతు భరోసా ఇచ్చామని చెబుతుంటే మిగతా 9లక్షల మందికి రైతు బంధు ఎగ్గొట్టినట్టా అని ప్రశ్నించారు. జూలా నాయక్ కుమారుడు హైదరబాద్‌లో ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారని ప్రభుత్వం ఉచిత బస్సు పథకంతో అతని బ్రతుకు రోడ్డుమీద పడిందని భార్యతో కలసి వరి సాగు చేస్తే కరెంట్ కోతలతో ఎండిపోయిందని రాష్ట్రవ్యాప్తంగా రైతుల దీనస్థితి ఈ విధంగానే ఉందని ప్రభుత్వం ఎండిన పంటలకు నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్థికమంత్రి, విద్యుత్‌శాఖమంత్రి,వ్యవసాయశాఖ మంత్రి సమన్వయంతో పనిచేసిఉంటే 448 మంది రైతుల ఆత్మహత్యలు జరిగేవా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయేవా రైతు బంధు రాక రైతులు గోసపడేవారా అని ఎద్దేవా చేశారు. నిరంజన్ రెడ్డి వెంట మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం, ధర్మా నాయక్, కృష్ణా నాయక్, చిట్యాల.రాము, చంద్రశేఖర్, నారాయణ్ నాయక్, టీక్య నాయక్, రూప్లా నాయక్, తదితరులు ఉన్నారు.

ఎండిపోతున్న వరి పంటలు..

ఆందోళనలో రైతులు



ఎండిన వరి పంటను పశువులకు మేతగా వదిలిన రైతులు

- ధన్వాడ మండలం మంత్రోనిపల్లిలో 50ఎకరాల్లో ఎండిన వరి
- ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు, - సర్కారు ఆదుకోవాలని వేడుకోలు

ధన్వాడ,మార్చి 17 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని మంత్రోనిపల్లి గ్రామంలో చేసిన వరి పంటలకు సకాలంలో సాగునీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో భూగర్భజలాలు వేగంగా తగ్గిపోవడంతో పలు ప్రాంతాలు కరువును ఎదుర్కొంటున్నాయి. ప్రస్తుతం వివిధ పంటలు కీలక దశలో ఉండగా వాటిపై ఈ సమస్య ప్రభావం తీవ్రంగా చూపుతోంది. బావులు,బోర్లు ఎండిపోవడం,చెరువులు ఖాళీగా ఉండటంతో భూగర్భజలాలు పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. వరి,వేరుశనగ, కూరగాయల వంటలకు నీరు చాలా అవసరం. మరో నెలలో పంటకోతకు రానున్న నేపథ్యంలో అనిశ్చితి నీడ కమ్మేస్తోంది. మండల పరిధిలోని మంత్రోనిపల్లి గ్రామానికి చెందిన రైతులు అందరూ కలిసి 150ఎకరాలు వరి పంట వేయగా మరో 20రోజుల్లో వరి వంట చేతికొస్తుందనుకుంటుండగా అందులో దాదాపు 50 ఎకరాలు ఎండిపోయిందని ఎకరానికి రూ.30వేలు ఖర్చు చేసామని రైతులు వాపోతున్నారు. ప్రస్తుతం సాగునీరు లేక పంటలు ఎండిపోవుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఎండిన పంటను చివరకు పశువులకు మేతగా వదిలిపెట్టడం జరిగిందని పలువురు రైతులు కంట కన్నీరు పెట్టుకుంటు మండల వ్యవసాయ శాఖ అధికారులు, నారాయణపేట జిల్లా కలెక్టర్ పరిశీలించి నష్టపరిహారం మంజూరు చేసి అదుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

బోర్లు బండ్ అయ్యాయి ..

నా పేరు మేకల నరసింహులు నేను బీఈడీ కంప్లీట్ చేశాను. ఏ ఉద్యోగం లేక వ్యవసాయం చేయాలని నాకు ఉన్న నాలుగు ఎకరాల్లో వరి పంట వేశాను. నాకు ఆరు బోర్లు ఉన్నాయి. ప్రతి సంవత్సరం పంట సాగు చేస్తున్నా ఎప్పుడు ఇలా కాలేదు. ఆ నమ్మకంతోనే ఈసారి కూడా పంట సాగు చేశాను. ఇంకా పదిహేను రోజులు అయితే పంట కోతకొచ్చే దశలో ఉంది. హఠాత్తుగా బోర్లు బండ్ అయిపోయాయి చేతికొచ్చిన పంట నేలపాలవుతుందని మళ్లీ మూడు బోర్లు వేశాను. అందులో రెండు బోర్లు ఫెయిల్ అయ్యాయి. ఒక బోరు నీళ్లు వచ్చాయి దానికోసం ఒక మోటార్ కొత్తది తెచ్చాను నాలుగు రోజులు నడిచింది. ఐదవ రోజు అది కూడా బండ్ అయిపోయింది. నాకు రైతుబంధు కూడా రాలేదు ఇప్పుడు ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుకుంటున్నాను.

మేకల నరసింహులు

చుక్క నీళ్లు కూడా రావడం లేదు..

నా పేరు నరసింహులు నేను వికలాంగున్ని నేను గత సంవత్సరం లాగానే ఈసారి కూడా వరి పంట వేశాను ఇలా సడన్‌గా భూగర్భజలాలు పడిపోతాయని అనుకోలేదు 15 కోతకొచ్చే దశలో ఉన్న వరి పంట ఎండిపోవడంతో నేను రెండు బోర్లు వేశాను చుక్క నీళ్ళు కూడా రాలేదు. నాకు రైతుబంధు కూడా రాలేదు. నేను వ్యవసాయాన్ని నమ్ముకుని ఉన్నాను. మా చుట్టుపక్కల దాదాపుగా 20 బోర్లు వేశారు. పంట నష్టపోయిన రైతులను, మమ్ములను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుకుంటున్నాను.

రైతు నరసింహులు

విద్యార్థులకు ప్రశాంత వాతావరణం కల్పించాలి

విద్యార్థుల తల్లిదండ్రులకు లేఖలు అందించిన ఉపాధ్యాయులు

తల్లిదండ్రులకు లేఖలు అందిస్తున్న ఉపాధ్యాయులు

పెబ్బేరు,మార్చి17 ప్రభాతవార్త: పెబ్బేరు మండలం యపర్లగ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వినూత్నంగా విద్యార్థుల తల్లిదండ్రులకు లేఖలు అందించారు. పరీక్షలు దగ్గరపడుతున్న సమయంలో విద్యార్థులు ఇంటిదగ్గర ప్రశాంత వాతావరణం కల్పించాలని విద్యార్థులు చదువుకు నేటప్పుడు టీవీ పెట్టడం, సెలిఫోన్లు మాట్లాడడం ఇతరత్రా పనులను విద్యార్థులకు డిస్టబెన్స్ చేయకూడదని పరీక్షలుదగ్గర పడుతున్న నందన విద్యార్థులను దగ్గరుండి చదివించాలని, పరీక్షల సమయంలో విద్యార్థులకు పొలం పనులు గాని ,ఇంటి పనులు గాని చెప్పకుండా ఈ విషయాలని ఒక లెటర్లో ముద్రించి విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు ప్రతి ఒక్క ఇంటికి స్వయంగా తిరిగి వారి తల్లిదండ్రులకు లేఖలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పలస శంకర్‌గౌడ్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, బాలమ్మ, మైనదిన్, ఈశ్వర్ రెడ్డి, శ్రీధర్, ఇందిరమ్మ, రమేష్, గ్రామస్తులు, నాయకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎమ్మార్ పీఎస్ నాయకుల ఆర్థిక సాయం

నవాబుపేట, మార్చి 17 ప్రభతవార్త : కొండాపూర్ ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో అంత్యక్రియలకు ఆర్థిక సహాయాన్ని అందించారు. మండల పరిధిలోని కొండాపూర్ గ్రామ నివాసి అజిలాపురం చిన్న వెంకటయ్య అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ ప్రజాప్రతినిధులు కొత్త గొల్లరాజు రూ.2వేలు ఎమ్మార్పీఎస్ నాయకులు కుల పెద్దలు రూ.3200 మొత్తం రూ. 5200 అంత్యక్రియల కోసం కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు కోస్గిజంగయ్య మాదాస్, కృష్ణయ్య మాదాసు, శాంతయ్య, కోస్గి వెంకటయ్య, కోస్గి శంకర్, కోస్గి కేశవులు, కోస్గి కృష్ణయ్య, లైన్‌మెన్ మాదాసు బాలరాజ్, ఎం. కృష్ణయ్య, ఆటో మాదాసు చెన్నయ్య, కోస్గి నర్సింలు, బాలకృష్ణ, హెచ్. లక్ష్మయ్య, సత్తయ్య, కె.కృష్ణయ్య, హెచ్. అమృతమ్మ, పి.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మామిడి తోటకు నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

కాయలతో సహా డ్రిప్పు పైపులు విద్యుత్ వైరు ట్రాన్స్ఫారం అగ్నికి ఆహుతి

దాదాపు ఆరు లక్షలకు పైగా నష్టం

కాలిపోయిన మామిడి తోటలో విచారణలో రైతు

వీపనగండ్ల, మార్చి 17 ప్రభాతవార్త : అగ్నికి ఆహుతైన మామిడి తోట ఆరు లక్షలకు పైగా నష్టం వాటిల్లినట్లు సగనమోని పెద్ద శేషయ్య, సగనమోని వెంకటయ్య, సగనమోని చిన్న శేషయ్య బాధ్యత రైతులు తెలిపారు. ఈ సంఘటన ఆదివారం రాత్రి జరిగినట్లు వారు తెలిపారు. అయితే దాదాపు పది ఎకరాలలో 450 చెట్లకు పైగా మామిడి తోటను నాటడం జరిగిందని అవి 12 సంవత్సరాలకు పైగా అయినా చెట్లని వారు తెలిపారు. అయితే గుర్తుతెలియని వ్యక్తులు ఎవరో మామిడి తోటను అంటించినట్లు తెలుస్తుందని బాధితులు తెలిపారు. అందులో ట్రిప్పు పైపులైను వైర్లు విద్యుత్తువి ఉన్నాయని అవి మొత్తం కాలిపోవడం జరిగిందని వారు తెలిపారు. అయితే చెట్లకు ఉన్న మామిడికాయలు కూడా కాలిపోవడం జరిగిందని వాటిని 20 రోజులు అయితే దాదాపు 5 బండ్ల కాయలకు పైగా తెంపే వాళ్ళమని వారు బాధ వ్యక్తం చేశారు. దాదాపు ఒక బండికి రెండు లక్షలకు పైగా పెట్టుబడి వచ్చేదని వారు తమ ఆవేదన వ్యక్తం చేస్తూ తెలిపారు. ఈ సంఘటన గ్రామాలలో ఎక్కువ అవుతుందని వారు వాపోయారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారు కోరారు. ఇందులో ట్రాన్స్ఫారం విద్యుత్ వైర్ కూడా కాలిపోవడం జరిగిందని వారు తెలిపారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జగత్ రెడ్డి

ఉప్పునుంతల, మార్చి 17 ప్రభాతవార్త : 2025,26 సంవత్సరానికి గాను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి జిల్లెల్ల జగత్‌రెడ్డి సూచించారు.సోమవారం మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే భూమి చదును పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా కూలీలు ఇతర ప్రాంతాలకు ఉపాధి కోసం వలసలు వెళ్లకుండా చేపట్టిన ఈ పథకాన్ని జాబు కార్డు కలిగిన ప్రతి కూలీ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. భూమి పూజ చేసిన వారిలో నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల జగత్ రెడ్డితో పాటు ఫీల్డ్ అసిస్టెంట్ సైదులు, కూలీలు సేమ్ మల్ల రాజేందర్ రెడ్డి, బూరం ఆంజనేయులు, పుట్ట ప్రతాప్ రెడ్డి, ధ్యాప వెంకటరెడ్డి, సీమర్ల సుమతమ్మ, పుట్ట కళావతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి :జిల్లా ఎస్పీ

ఫిర్యాదులు స్వీకరిస్తున్న నారాయణపేట జిల్లా ఎస్పీ

నారాయణపేట టౌన్, మార్చి 17 ప్రభాతవార్త : ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 09 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సీఐ, ఎస్సైలకు సూచిం చారు. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకో వాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించు కోవాలని, ఏలాంటి ఆవేశాలకు లోనుకారదు అని ఫిర్యాదు దారులకు ఎస్పీ సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదు లు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబం ధిత అధికారులకు సూచించారు. ఒకవేళ ఫిర్యాదులు పెండింగ్లో ఉంటే వాటికి సంబంధించిన సమా చారం ఫిర్యాదు దారులకు ఫోన్ ద్వారా తెలియజేయాలని ఎస్పీ తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి. కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

మహిళలకు, బాలికలకు అవగాహన కార్యక్రమం

కృష్ణ, మార్చి 17 ప్రభాతవార్త : మండల పరిధిలోని కుసుమర్తి గ్రామంలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం మహిళలకు, బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత కేంద్ర జెండర్ స్పెషలిస్ట్ నరసింహులు మాట్లాడుతూ బాల్య వివాహం చట్టాలపై అవగాహన పెంపొందిస్తూ ఆడపిల్లలు 18 సంవత్సరాలు నిండిన తర్వాతే పెళ్లిళ్లు చేసుకోవాలని బాల్య వివాహం చట్టారిత్య నేరమని అమ్మాయిలను రక్షిద్దాం అమ్మాయిలను చదివిద్దాం అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరు చదువుకునే విధంగా చూడాలన్నారు. విద్య కోసం ప్రభుత్వాలు అనేక సౌకర్యాలను కల్పిస్తున్నాయని, ఎటువంటి అనుమానాలున్నా పిల్లల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1089 పనిచేస్తుందని, సోషల్ మీడియా దుష్ప్రభావాలలో పడకుండా జాగ్రత్తగా ఉండాలని నేటి సమాజంలో విద్య ఆవశ్యకత శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలని అన్నారు. తదనంతరం అనిత మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు క్రమశిక్షణ, విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని, చిన్నపిల్లలను బాల కార్మికులుగా కాకుండా విద్యవంతులుగా చేయాలని భేటీ బచావో బేటి పడావో పథకం ముఖ్య ఉద్దేశం లింగ నిష్పత్తి పెంచడానికి ప్రతి అమ్మాయిలను, అబ్బాయిలను ఇద్దరినీ సమానంగా చూడాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమ్మాయిలకు ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి యోజన, మిషన్ వాత్సల్య, లేబర్ కార్డు మొదలగు పథకాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, అంగన్వాడీ టీచర్, గ్రామస్తులు దేవేంద్రప్ప, శరణప్ప, కృష్ణ మహిళలు, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

జిల్లాలో నీటి నాణ్యతను నిరంతరం పరీక్షించి

శుద్ధ నీరు అందించాలి : కలెక్టర్

తాగునీటి ప్లాంట్‌ను ప్రారంభించిన కలెక్టర్ సంతోష్

గద్వాల,మార్చి17 ప్రభాతవార్త: జిల్లాలో నీటి నాణ్యతను నిరంతరం పరీక్షించి, శుద్ధమైన తాగునీరు ప్రతి ఒక్కరికీ చేరేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లాకలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీఎస్ 27లో జిల్లా గ్రామీణ నీటి విశ్లేషణ ప్రయోగశాలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ ప్రయోగశాలలో ఇన్‌స్ట్రుమెంటేషన్ ల్యాబ్, మైక్రోబయాలజీ ల్యాబ్, కెమికల్ అనాలిసిస్ ల్యాబ్, ట్రైట్రేషన్ ప్రాసెస్ తదితర విభాగాలను పరిశీలించారు. నీటి నాణ్యతను శాస్త్రీయంగా విశ్లేషించే విధానం, నీటిలో హానికరమైన సూక్ష్మజీవులు, రసాయనాల స్థాయిని గుర్తించేందుకు అందుబాటులో ఉన్న పరికరాల వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు శుద్ధమైన తాగునీరు నిరంతరం అందించేందుకు, నీటి నాణ్యతను ఖచ్చితంగా పర్యవేక్షించే లక్ష్యంతో జేజేమ్ మార్గదర్శకాలు అనుసరిస్తూ, ఎన్ఎబీఎల్ అక్రిడిటేషన్‌కు అనుగుణమైన ప్రమాణాలతో జిల్లా స్థాయి నీటి నాణ్యత ప్రయోగశాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ల్యాబ్ ద్వారా తాగునీటి నమూనాలను శాస్త్రీయంగా విశ్లేషించి, అందులోని రసాయనాలు, సూక్ష్మజీవుల కాలుష్య స్థాయులను ఖచ్చితంగా గుర్తించవచ్చని తెలిపారు. గ్రామ స్థాయిలో బోరు బావులు, ఓపెన్ బోర్లు, చేతి పంపులు, పబ్లిక్ వాటర్ సప్లై (పిడబ్ల్యూఎస్), మిషన్ భగీరథ పథకం ద్వారా సరఫరా అవుతున్న తాగునీటి నాణ్యతను నిరంతరం పరీక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో నీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించి, అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శుద్ధమైన తాగునీరు ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని తెలిపారు. అంతకుముందు ఐడీఓసీ సముదాయంలో ప్రజలు, కార్యాలయ సిబ్బందికోసం తాగునీటి సౌకర్యాన్ని ప్రారంభించారు. కార్యాలయాన్ని సందర్శించే ప్రజలు, ముఖ్యంగా ప్రజావాణి వంటి కార్యక్రమాలకు హాజరయ్యే ప్రజలు వేసవి తాపానికి ఇబ్బంది పడకుండా, స్వచ్ఛమైన త్రాగునీటి సౌకర్యం అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, ఆర్డీఓ శ్రీనివాసరావు, డిపిఓ నాగేంద్రం, మిషన్ భగీరథ ఈ.ఈ ఇంట్రా శ్రీధర్ రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తపాల శాఖ ద్వారా తలంబ్రాలు

గద్వాల,మార్చి17 ప్రభాతవార్త: భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం కోసం తపాల శాఖ ద్వారా తలంబ్రాలు నేరుగా ఇంటికి అందిస్తామని తపాలాశాఖ గద్వాల్ సహాయ పర్యవేక్షకులు ఎల్. సైదా నాయక్ పేర్కొన్నారు. ఈ నెల 31 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు రూ.450 చెల్లించిన వారికి అంతరాలయ అర్చన పది గ్రాముల కళ్యాణ తలంబ్రాలు, రెండు ముత్యాలు, కలకంద ప్రసాదం, అక్షింతలు, పసుపు, కుంకుమ రూ. 150 రూపాయలు చెల్లిస్తే ముత్యాల తలంబ్రాలు అందిస్తామన్నారు. ఆసక్తిగల భక్తులు సమీపంలోని తపాలా కార్యాలయం, పోస్ట్ మ్యాన్ కు నగదు అందించవచ్చన్నారు. గద్వాల్ జిల్లా వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన తెలిపారు.

భార్య ఫిర్యాదు మేరకు

భర్త పై కేసు నమోదు

ఖిల్లాఘణపురం, మార్చి 17 ప్రభాతవార్త : భార్యాభర్తల మధ్య తగాదా భర్త పై భార్య ఫిర్యాదు చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది పోలీసుల కథనం ప్రకారం మండల పరిధిలోని వెనికి తండా గ్రామానికి చెందిన కేతావత్ లావణ్య 25 సంవత్సరాలు తన భర్త కేతావత్ శ్రీను 29 సంవత్సరాలు ఈనెల 16వ తేదీ రాత్రి 9 గంటల సమయంలో శీను తన భర్త లావణ్య దగ్గరకు వచ్చి వాగ్వాదం చేసి గొడవపడ్డారు. అక్కడే ఉన్నా లావణ్య తల్లిదండ్రులు లక్ష్మి లాలు నాయక్ అడ్డుకున్నారు. శీను పక్కనే ఉన్న కర్ర తీసుకొని ఇరువురి పై దాడి చేయడంతో అత్తమామలకు గాయాలయ్యాయి. భార్య లావణ్య ఫిర్యాదు మేరకు భర్త శ్రీను పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ బి.శ్రీనివాసులు తెలిపారు.

ప్రజలు వడదెబ్బకు గురికాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

వడదెబ్బ నివారణ పోస్టర్‌ను ఆవిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్

గద్వాల, మార్చి 17 ప్రభాతవార్త : ప్రజలు వడదెబ్బకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సూచించారు. సోమవారం ఐడీఓసీ సమావేశ హాల్‌లో వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించే గోడ పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరూ వడదెబ్బకు గురికాకుండా ఉండాలంటే తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోజూ తగినన్ని నీళ్లు త్రాగడం, నేరుగా ఎండ వేడిమి తాకకుండా జాగ్రత్తలు పాటించడం ముఖ్యమని చెప్పారు. మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లకూడదని, ఈ సమయంలో శారీరక శ్రమ అవసరమైన పనులను నిర్వహించకూడదని తెలిపారు. బయటకు వెళ్లే అవసరం ఉంటే తల కప్పుకునే విధంగా గుడ్డలు, టోపీలు, గుడ్డ మఫ్లర్లు వాడాలని సూచించారు. మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల మధ్య వంట చేయకూడదని, ఎందుకంటే ఈ సమయంలో ఉష్ణోగ్రతలు అత్యధికంగా ఉంటాయని తెలిపారు. లేత రంగుల నూలు దుస్తులు ధరించడం, ఆల్కహాల్, మత్తుపదార్థాలు తీసుకోవడం మానుకోవడం అవసరమని పేర్కొన్నారు. అధిక మసాలా ఉన్న ఆహారం తినకుండా, పోషకతత్వంతో కూడిన తేలికపాటి ఆహారం తీసుకోవాలన్నారు. శుభ్రమైన తాగునీటినే ఉపయోగించాలని, కూల్‌డ్రింక్స్, అధిక చక్కెర ఉన్న పానియాలు, కాఫీ, టీ వంటి పానీయాలను తగ్గించాలని సూచించారు. ఆసుపత్రుల్లో, గ్రామాల్లో ఆశా వర్కర్ల వద్ద ఓఆర్ఎస్ అందుబాటులో ఉన్నందున, అవసరమైన వారు దీన్ని ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. తీవ్రమైన వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే, సంబంధిత వ్యక్తిని వెంటనే 108 అంబులెన్స్ సహాయంతో దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగరావు, ఆర్డీఓ శ్రీనివాసరావు ,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సిద్దప్ప, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమం ఐజేయుతోనే సాధ్యం

టియుడబ్ల్యూజే (ఐజేయు) హాస్టల్ నాయకుడు అహ్మద్‌పాషా.. యూనియన్ సభ్యత్వాల నమోదు ప్రారంభం

సభ్యత్వం అందజేస్తున్న అహ్మద్ పాషా

మహబూబ్‌నగర్,మార్చి17 ప్రభాతవార్త: తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు సంఘం కృషితోనే జర్నలిస్టులసంక్షేమం సాధ్యం అవుతుందని యూనియన్ రాష్ట్రనాయకుడు అహ్మద్ పాషా అన్నారు.మహబూబ్‌నగర్‌లోని ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో సోమవారం నిర్వహించిన మహబూబ్‌గర్ జిల్లా సభ్యత్వ నమోదును జిల్లా అడహక్ కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. మహబూబునగర్ జిల్లాలో టియూడబ్ల్యుజెను మరింత పటిష్ట పరిచేందుకు 2025,26 సంవత్సరా నికిగాను పలువురు జర్నలిస్టులు తమ సభ్యత్వాలను నమోదు చేసుకు న్నారు. మహబూబ నగర్ పట్టణంలో సభ్యత్వాలు ప్రారంభించిన మొదటి రోజునే 60 మంది జర్నలిస్టులు సభ్యత్వాలను పొందారు. ఈ నెల చివరి తేది వరకు మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదుకార్యక్రమం కొనసాగుతుందని ప్రతి జర్నలిస్టు టియూడబ్ల్యజె (ఐజెయూ) లో చేరాలని ఆయన పిలుపునిచ్చారు. మండలాల వారీగా ఉన్న గ్రామీణ జర్నలిస్టులు పాత సభ్యత్వాలను రెన్యూవల్ చేయించుకోవాలని ఇప్పటి వరకు సభ్యత్వం పొందని వారునమోదుచేసుకోవాలని జర్నలిస్టులకు సూచించారు.ప్రతి జర్నలిస్టుకు విద్య, వైద్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోనున్నట్లు ఆయన వివరించారు. ఈ సభ్యత్వ నమోదు లో జిల్లా అడహక్ కమిటీ సభ్యులు జెమిని శేఖర్,ముజిబ్, పేట వెంకటయ్య, గోకులం వెంకటేష్, తేజ వెంకట్, సినీయర్ జర్నలిస్టులు ఐలమోని శేఖర్, పవన్ కుమార్‌రెడ్డి, సుభాష్ రెడ్డి, చంద్రశేఖర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, తిరుపతయ్య, శంకర్ గౌడ్, నరేందర్ గౌడ్, గోకులం రవి, వెంకటేష్ (ఎస్9 న్యూస్), జయాకర్ గౌడ్, ఫోటో జర్నలిస్టులు రాజు, మధు, విడియో జర్నలిస్టులు సందీప్ రెడ్డి, నర్సింగ్ రెడ్డి, నగేష్, రామ్ కొండ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి బాసటగా బిజెపి ఉంటుంది

మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ

వనపర్తి రూరల్,మార్చి 17, ప్రభాతవార్త: ఎమ్మార్పీఎస్ తమ న్యాయమైన డిమాండ్లను సాధించే వరకు బిజెపి పార్టీ మద్దతుగా నిలుస్తుందని జిల్లా బిజెపి అధ్యక్షుడు డి.నారాయణ అన్నారు. ఏబిసిడి వర్గీకరణ సాధనకై ధర్నా చౌక్‌లో నిర్వహిస్తున్న ఏడవ రోజు రిలే నిరాహార దీక్షలకు బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ తరఫున పలువురు నాయకులు మద్దతుగా దీక్షలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 1994లో మాదిగ, మాదిగ ఉపకులాల ఏబిసిడి వర్గీకరణ కొరకై ఉద్యమం ప్రారంభించి, అనేక ప్రభుత్వాల మద్దతు కై వీరోచిత పోరాటం చేసినా గత ప్రభుత్వాలు మాదిగ ఉప కులాలను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలుగా చూశారని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2024 సెప్టెంబర్ లో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన మహాసభ సందర్భంగా మందకృష్ణ మాదిగ న్యాయమైన నిస్వార్థ ఉద్యమానికి మద్దతుగా నిలబడి కేంద్ర ప్రభుత్వ చొరవ తో సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు రావడం జరిగిందని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేసే మొదటి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ సూచనలను పెడచె విన పెట్టి ఏకపక్షంగా మాదిగ ఉప కులాలకు అన్యాయం చేసే విధంగా ప్రయత్నిస్తున్నాడని వారి న్యాయమైన డిమాండ్లు పూర్తయ్యేవరకు బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు వనపర్తి జిల్లా పార్టీ కూడా ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి బాసటగా ఉంటుందని అన్నారు. ఈ దీక్షకు మద్దతు తెలిపిన వారిలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి దంతోజు నవీన్ చారి, ఓబిసి మోర్చా అధ్యక్షుడు రవికుమార్, సీనియర్ నాయకుడు ఉందేకోటి అంజి, ఎస్సి మోర్చా అధ్యక్షులు ఆకుపోగు చాణిక్య, యువమోర్చా అధ్యక్షుడు ఎద్దుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

నేడు జరిగే మెగా ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేద్దాం

టియుడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టు యూనియన్

వనపర్తి టౌన్, మార్చి17 ప్రభాతవార్త: టీయుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో (18032025) నేడు ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లాలోని జర్నలిస్టు లందరు కుటుంబ సమేతంగా సద్వినియోగం చేసుకోవాలని టీయూడబ్ల్యూజే (ఐజే యు) జర్నలిస్ట్ యూనియన్ నాయకులు, మెడికల్ క్యాంపు నిర్వాహకులు బొడ్డుపల్లి లక్ష్మణ్, ద్యారపోగు మన్యం, కుమార్, గంధం దినేష్, తైలం అరుణ్ రాజ్‌లు సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. మెడికవర్ హాస్పిటల్ హైదరాబాద్ వారి సౌజన్యంతో నిర్వహించ తలపెట్టిన ఉచిత మెగా వైద్య శిబిరం వనపర్తి జిల్లా చిట్యాల క్రాస్ రోడ్ లో గల దేశినేని శ్యామలమ్మ ఫంక్షన్ హాల్ నందు ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నామని వారు పేర్కొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గుండెకు సంబంధించిన వైద్య పరీక్షలు, 2డి ఎకో, ఈసీజీ, షుగర్, బీపీ, ఎత్తు, బరువు వంటి అనేక వైద్య పరీక్షలు చేయడమే కాకుండా ఉచితంగా మందులు కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ హాజరుకానున్నారని బొడ్డుపల్లి లక్ష్మణ్, ద్యారపోగు మన్యం, కుమార్, గంధం దినేష్, తైలం అరుణ్ రాజ్ లు ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

మండలంలో కొత్త రేషన్ కార్డుల కొరకు దరఖాస్తుల వెల్లువ

మాట్లాడుతున్న తహసీల్దార్

ఇటిక్యాల, మార్చి 17 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం గ్రామాలలో అర్హులైన వారి నుండి ప్రజా పాలన, అలాగే గ్రామసభల ద్వారా కొత్తగా రేషన్ కార్డుల కొరకు అలాగే రేషన్ కార్డు ఉండి కొత్తగా పెళ్లయిన వారిని అలాగే పిల్లలను కార్డులో చేర్చుటకు దరఖాస్తులు చేసుకున్నారని మొత్తం 14 గ్రామపంచాయతీలలో గ్రామసభ ద్వారా కొత్త రేషన్ కార్డుల కొరకు 1004. ప్రజా పాలన ద్వారా 1330 మొత్తం 2334. అదేవిధంగా కార్డులలో కుటుంబ సభ్యులను చేర్చుట కొరకు 1268 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు తాహసిల్దార్ వీరభద్రప్ప తెలిపారు. కొత్త కార్డుల కొరకు అలాగే కార్డులు ఉండి కుటుంబ సభ్యులను చేర్చుటకు మొత్తం 3602 దరఖాస్తులు రాగా ఇప్పటివరకు 3140 దరఖాస్తులను ఆన్ లైన్‌లో నమోదు చేసినట్లు ఇటిక్యాల తహసిల్దార్ వీరభద్రప్ప తెలిపారు.

టీబీ రోగులకు హెల్త్ కిట్స్ పంపిణీ

హెల్త్ కిట్స్ పంపిణీ చేస్తున్న కలెక్టర్

మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 17 ప్రభాతవార్త : లోక్ భాంతీ ఎడ్యుకేషన్ సొసైటీ , ఆరగెన్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో టి.బి.రోగులకు నిక్షయ్ పోషణ కిట్లు అందజేశారు. సోమవారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కలెక్టర్ సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, డిఎంహెచ్ఓ డా.కృష్ణ, డిటిసిఓ డా. మల్లికార్జున్ డీఐఓ డా. పద్మజ, పీఓ డా. భాస్కర్ నాయక్, జిల్లా టిబి ఫీల్డ్ సిబ్బంది హాజరయ్యారు. టిబి రోగులకు పోషణ మద్దతు కోసం 33 ఆహార బాస్కెట్లు పంపిణీ చేశారు.

దామరగిద్ద

ముగిసిన వట్టెం వెంకన్న బ్రహ్మోత్సవాలు

◆భక్తిశ్రద్ధలతో చక్రతీర్థం

బిజినేపల్లి, మార్చి 17 ప్రభాతవార్త: వట్టెం వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం ప్రత్యేక భక్తి కార్యక్రమాలతో ముగిశాయి. సోమవారం ప్రాతరారాదన, చతుస్రార్చన, సేవాకాలం, హోమం, రాజభోగం, పూర్ణాహుతి అనంతరం నవకలశ స్నపన చక్రతీర్తం అత్యంత శాస్త్రోక్తంగా, వైభవంగా జరిగింది. యజ్ఞ చార్యులు శ్రీమద్వాదుల సముద్రాల శ్రీమన్నారాయణ, శ్రీకర్,శేషశాయి, రంగనాథ్, ప్రసాద్, నరసింహాచార్యులు, నవీన్, తివారీ అర్చక బృందం ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణ మధ్యస్వామివారి పుష్కరిణిలో ఉత్సవ మూర్తులకు, శంఖు చక్రనామాలకు చక్రస్నానం చేయించారు. బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై చక్రతీర్థం కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తి కార్యక్రమాల్లో సందడి ప్రతాప్ రెడ్డి, దేవస్థాన అభివృద్ధి కమిటీ చైర్మన్ అనంత నరసింహా రెడ్డి, సందడి రాంచంద్రారెడ్డి, బండారు రాజశేఖర్, కొర్రా చంద్రారెడ్డి, గుబ్బ సత్యం, నరేందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, భాస్కరాచారి, వికాస తరంగిణి సభ్యులు పాల్గొన్నారు. చివరగా సోమవారం రాత్రి పల్లకిసేవ, ఆచార్యులకు సన్మానంతో స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా ముగింపు పలికారు.

చక్రతీర్థం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

స్వామివారి శంకు చక్రాలను ఊరేగిస్తున్న భక్తులు

ఆర్టీసీ డిపోకు 16 కొత్త బస్సులు కేటాయింపు

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, మార్చి 17 ప్రభాతవార్త: కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆర్టీసీ బస్సు డిపోకు నూతన 16 కొత్త డిజిల్ బస్సులను మంజూరయ్యాయని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం అందించిన కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళలలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాత బస్సులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని, కొత్త బస్సులను మంజూరు చేసి 16 కొత్త బస్సులను అందించిన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కల్వకుర్తి నియోజకవర్గం ప్రజల తరపున కృతజ్ఞతలు, ధన్యవాదాలు పత్రిక ముఖంగా తెలియజేస్తున్నాను అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు.

జిల్లా అవోపా కార్యవర్గంలో కల్వకుర్తి అవోపా సంఘం సభ్యులు ఎంపిక

కల్వకుర్తి, మార్చి 17 ప్రభాతవార్త: నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆదివారం రాత్రి నిర్వహించిన అవోపా నూతన కార్యవర్గం కమిటీ ఎన్నికలో కల్వకుర్తి అవోపా సభ్యులు ఎంపికయ్యారు.జిల్లా ఉపాధ్యక్షులుగా పి.సతీష్‌గుప్త, వి.బివిజయభాస్కర్, జి.నర్సింహ్మాయ్య, జిల్లా సంయుక్త కార్యదర్శులుగా పి.విజయకుమార్, పి.జంగయ్య, జె.విజయకుమార్, జి.కూమారస్వామి, వై.శోభన్ బాబు,కార్యవర్గ సభ్యులుగాఈ.రమేష్, జి.శ్రీనివాసులు, ఎస్.రాజేష్,ఎం.వెంకటస్వామిలు ఎన్నికయ్యారు. 2025-26 సంవత్సరం జిల్లా కార్యవర్గ కమిటీ సభ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు.

ప్రభుత్వ భూమిని పేదలందరికి పంపిణీ చేయాలి

●సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వి.పర్వతాలు

కొల్లాపూర్, మార్చి 17 ప్రభాతవార్త: పెంట్లవెల్లి మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ భూమి ఇళ్ల స్థలాల కోసం పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పెంట్లవెల్లి మండల కేంద్రంలోని సుధాకర్ రైస్ మిల్ ఆవరణంలో రిలే నిరాహార దీక్షలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రిలే దీక్షలను ప్రారంభిస్తూ సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు మాటాడుతూ పెంట్లవెల్లి మండల కేంద్రంలో గత సంవత్సరం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సర్వే నెంబరు 22, 27లో గుడిసెలు వేసుకుని దాదాపు 40 రోజుల పాటు ఆందోళన పోరాటాలు నిర్వహించామని ఆర్డిఓ కార్యాలయం దగ్గర పాదయాత్ర నిర్వహించి ఆర్డిఓకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, అలాగే పెంట్లవెల్లి మండల తహసిల్దారుకి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, పేదలందరూ ఇళ్లస్థలాలు కావాలని వ్యక్తిగత దరఖాస్తులు కూడా ఇచ్చామని నేటికి ఆ సమస్య పరిష్కారం కాలేదని కుటుంబాలు పెరిగి ఇళ్లస్థలాలు లేక కిరాయి ఇళ్లలో ఉంటూ చాలీచాలని వేతనాలతో పూట గడవని పరిస్థితిలో పలు కుటుంబాలు కిరాయి ఇళ్లలో ఉంటూ కిరాయిలు చెల్లిస్తూ తీవ్రమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉన్నారని కాబట్టి ప్రభుత్వం 20 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన భూమిని నేటికీ ఇళ్లస్థలాలకు పంపిణీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజలు దుర్భరమైన జీవనం గడుపుతున్నారని తక్షణమే ఇంటి స్థలాన్ని ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులుడి.ఈశ్వర్,మండలనాయకులు హనుమంతు,కురుమయ్య, శ్రీనివాసులు, తిమ్మస్వామి,పసుపుల లక్ష్మి, చెన్నమ్మ, గోవిందమ్మ, శివమ్మ, బాలస్వామి, వెంకటస్వామి, వెంకటమ్మ, సీతమ్మ, లక్ష్మి, ఈశ్వరయ్య, సరస్వతి, చెన్నమ్మ, బొజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై కలెక్టర్‌కు ఫిర్యాదు

మహ్మదాబాద్, మార్చి 17 ప్రభాతవార్త : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ఇసుక మాఫియా మట్టి మాఫియాకు అధికారుల అండ ఉందన్న నెపంతో రెచ్చిపోయి ఇష్టానుసారంగా అక్రమంగా ఇసుకను ప్రభుత్వ భూముల నుండి మట్టిని తరలిస్తున్నారు. అక్రమ మాఫియాను ఇదేంటని, పర్మిషన్ ఉందా అనిప్రశ్నించిన వారిని దౌర్జన్యంగా బెదిరింపులకు పాల్పడుతున్న విషయం తెలిసిందే. అయితే సోమవారం మహబూబ్నగర్ కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ఉమ్మడి గండీడు బిఆర్ఎస్ నాయకులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గత 15 రోజులుగా రంగారెడ్డిపల్లి, పగిడియాల, ధర్మాపూర్, అన్నారెడ్డిపల్లి వాగులలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తుంటే స్థానిక రెవెన్యూ ఆఫీసర్లు, స్థానిక ఎస్సై చూసి చూడనట్లుగా ఒక వర్గానికి మద్దతు ఇస్తున్నారు. సిసి రోడ్లకు కలెక్టర్ ఇసుక పర్మిషన్ ఇచ్చిందన్నసాకుతో గవర్నమెంట్‌కు కట్టాల్సిన డిడిలు ఒక్కొక్క గ్రామానికి 5 ట్రిప్పులకు డీడీలు కట్టి 9 గం.ల నుంచి ఐదు గంటల వరకు పర్మిషన్ ఉన్నా కూడా పోలీసు వాళ్ళు రెవెన్యూ వాళ్ల డబ్బులు తీసుకొని రాత్రి పగలు ఇష్టారాజ్యంగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. ఇదేమని ఎస్సైని అడిగితే నాకు సంబంధం లేదు రెవెన్యూ వాళ్ళని అడగండని అంటున్నారు. అదేవిధంగా మహమ్మదాబాద్ మండలంలోని కంచింపల్లి దగ్గర ఉన్న అయ్యప్ప గుడి దగ్గర మట్టిని వెంకటరెడ్డి పల్లి నుంచి ఇబ్రహీంబాద్ వరకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొన్ని వందల ట్రిప్పులు టిప్పర్లతో మట్టిని అక్రమ రవాణా చేస్తున్నారు.అదేవిధంగా రేషన్ బియ్యం మండలంలో గ్రామానికి ఒక ఏజెంట్‌ని పెట్టుకొని వారితో డబ్బులు తీసుకొని ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి శ్రీనివాసరెడ్డి,మాజీ సర్పంచ్ వెంకట్రాం రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెంట్యా నాయక్, రామచంద్ర రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ రామ్‌రెడ్డి, రాజ్ కుమార్ రెడ్డి, గోపాల్ మాజీ సర్పంచులు రాములు, నీలేష్ నాయక్, చెన్నారెడ్డి,నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

లింగాల, మార్చి17 ప్రభాతవార్త: విద్యార్థి జీవితంలో పాఠశాల విద్య చాలా కీలకమైందని ప్రిన్సిపాల్ శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థులు వీడ్కోలు పలికారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఏ వ్యక్తి అయిన జీవితంలో ఉన్నత స్థాయి చేరుకోవాలంటే పదవ తరగతి కీలకమన్నారు. పదవ తరగతి తరువాత ఆ విద్యార్థికి ఉన్నటువంటి ఆకాంక్షను బట్టి ఉన్నత విద్యకు మార్గం ఏర్పడుతుందన్నారు. పదవ తరగతి విద్యార్థులు తొమ్మిదవ తరగతిలో ఉన్న విద్యార్థులకు దిశ,నిర్దేశం చేస్తూ వీడ్కోలుగా పలికే సందర్భం జీవితంలో మార్చిపోలేదని అన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయి చేరుకోవాలని ఉపాధ్యాయులు ఆశీర్వదించారు. విద్యార్థులు మార్చిపోలేని విధంగా పాటలు పాడుతూ ఉత్సాహంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బాబయ్య, రాజు,శ్రీనివాస్,శివయ్య,కృష్ణ,పరమేష్ హలీం, వార్డెన్ రాజు తోపాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడులు పంపిణీ

కల్వకుర్తి, మార్చి 17 ప్రభాతవార్త: విద్యార్థులు పరీక్షల సమ యంలో భయాందోళన చెందకుండా ధైర్యంగా పరీక్షలు రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని ఎస్ఐ మాధవరెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి మండలంలోని ఎల్లికట్ట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మన సేవా సమితి ఆధ్వర్యంలో సమకూర్చిన పరీక్ష ప్యాడులు కల్వకుర్తి ఎస్ఐమాధవరెడ్డి చేతులమీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాధవరెడ్డి మాట్లా డుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలపై, మహానుభావులు జీవిత చరిత్ర, జనరల్ నాలెడ్జ్‌పై అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శిక్షణ ఎస్ఐఅమరేందర్‌రెడ్డి, ప్రధానోపా ధ్యాయులు రవీందర్‌నాయక్, ఉపాధ్యాయులు నరేష్, మన సేవాసమితి అధ్యక్షుడు ఆర్.వేణుగోపాల్, మన సేవా సమితి సభ్యులు రవీందర్‌రెడ్డి, సైదులు, కృష్ణయ్య, కేశవులు, సందీప్, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధితుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

■గద్వాల జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు

గద్వాల, మార్చి17 ప్రభాతవార్త: బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా విధులు నిర్వహించాలని గ్రీవెన్స్ డే లో జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు సహచర ఉద్యోగులను ఆదేశాలు ఇచ్చారు. ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిలాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 10 ఫిర్యాదులు డి.ఎస్పి వై.మోగిలయ్య, ఆయా సర్కిల్ అధికారుల సమక్షంలో స్వీకరించి అధికారులకు తగు సూచనలు ఇవ్వడం తో పాటు ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు,ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుంద న్నారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందు పరుస్తూ ఏ మేరకుపరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగావాటిని పరిష్కరించేలాచూస్తామనిఎస్పీ తెలిపారు.

ప్రజావాణిలో ప్రజా సమస్యలు వింటున్న ఎస్పీ, డిఎస్పీ

ఉపాధి హామీ సమస్యలు పరిష్కరించాలి

◆ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్. వెంకట్రాములు

నారాయణపేట టౌన్, మార్చి17 ప్రభాతవార్త: గ్రామీణ ఉపాధిలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్. వెంకట్రాములు డిమాండ్ చేశారు. ఉపాధి హామి పథకంలో పనిచేస్తున్న వాచర్స్, వనసేవకుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ దగ్గర జరిగిన ధర్నాలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో మొక్కల పెంపకంలో ప్రధాన పాత్ర వహిస్తున్న వాచర్స్, నర్సరీల్లో పనిచేస్తున్న వనసేవకులకు రోజు వేతనం రూ. 600 ఇవ్వాలని, పర్మినెంట్ జాబ్ కార్డ్స్ ఇవ్వాలన్నారు, కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత క్రమంగా ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయాలనే కుట్రలో భాగంగా నిధులు తగ్గిస్తూ వస్తుందన్నారు. బిజెపి కుట్రలు అర్థం చేసుకోకపోతే నిరంతరం మోసపోతూనే ఉంటామని అన్నారు. జిల్లా కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ వేసవిలో ఎండలు తీవ్రతరం అవుతున్నాయని పని ప్రదేశాల్లో నీడకోసం టెంట్లు, మంచినీళ్లు, ఓఆర్ఎస్ పాకెట్స్ అందుబాట్లో ఉంచాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం ఈజీఎస్ పిడి మొగులప్పకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బాలప్ప, శివకుమార్, భీంషన్, మొగులప్ప, భాస్కర్, అశోక్, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష సమయంలో ఒత్తిడిని అధిగమించాలి

■ప్రముఖ సైకాలజిస్ట్ శ్యాం ప్రసాద్

తెలకపల్లి, మార్చి17 ప్రభాతవార్త: పరీక్ష సమయంలో విద్యార్థులు ఒత్తిడిని అధిగమించాలని ప్రముఖ సైకాలజిస్ట్ శ్యాం ప్రసాద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సిద్ధార్థ మోడల్ స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పదవతరగతి పరీక్షలలో ఒత్తిడిని అధిగమించడానికి ప్రతి సబ్జెక్టుకు సమయం కేటాయిస్తూ ప్రణాళిక బద్ధంగా చదవాలని, ప్రతి సబ్జెక్టుకు ప్రణాళిక రూపొందించుకోవాలని, సమయ నిర్వహణ పరీక్ష సమయంలోచాలా అవసరం అన్నారు. విరామం తీసుకుంటూ,పనులకు ప్రాధాన్యతతో చదవాలన్నారు. తగిన విశ్రాంతి తీసుకోవాలని దానికోసం యోగ ధ్యానం, లోతైన శ్వాస తీసుకోవాలన్నారు. ఆరోగ్యం కోసం మంచి పోషకాహార పదార్థాలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని ఎల్లప్పుడూ విద్యార్థులు సానుకూలంగా ఉండి తమ విజయాన్ని దృశ్యమానం చేసుకోవాలన్నారు. పరీక్షలు బాగా రాస్తున్నట్టు ఊహించుకోవాలి వ్యూహాలు అనుసరించడం ద్వారా పరీక్షల నుంచి ఒత్తిడి తగ్గించుకోవచ్చని ఆయన అన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ మామిళ్ళపల్లి యాదయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాస్‌గౌడ్,అతిథులు రమేష్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలలో తమ అనుభవాలను తోటి విద్యార్థులతో పంచుకున్నారు.

మాట్లాడుతున్న ప్రముఖ సైకాలజిస్ట్ శ్యాం ప్రసాద్

తూకం, ధరలో తేడాలు ఉండొద్దు

●వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి

●ఎన్టీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్

మహబూబ్‌నగర్ మార్చి17, ప్రభాతవార్త: ప్రతి వినియోగదారుడు మార్కెట్లోని వస్తు సేవలను కొనుగోలు చేసేటప్పుడు అతి జాగ్రత్తగా ఉండి మోసాలు ఆరోగ్యానికి హానికరమైన తూకంలో గాని ధరలో గాని తేడా లేకుండా వస్తువులను కొనుగోలు చేయాలని ఎన్టీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ అన్నారు. సూచించారు. ఎన్టీఆర్ ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల మహబూబ్‌నగర్‌లో అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుడు తన హక్కుల్ని తన బాధ్యతల్ని తెలుసుకొని సుఖమైన జీవితాన్ని పొందాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బాల లింగయ్య,జిల్లా వినియోగదారుల సమాచార మండలి కన్వీనర్ ప్రతి వినియోగదారుడు తన హక్కుల్ని బాధ్యతలు తెలుసుకొని తన జీవితానికి సుఖమైన సంతోషమైన మన్నికగల వస్తువులు ఉపయోగించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వాణిజ్య శాఖ అధిపతి ఎం మధుసూదన్ శర్మ ఐక్యఏసి కోఆర్డినేటర్‌డాక్టర్ శ్రీదేవి వాణిజ్యశాస్త్రశాఖ సీనియర్ అధ్యాపకులు కిషోర్, వాసంతి, విశాల మరియు సిద్దయ్య పాల్గొన్నారు.

విరక్తమఠం సిద్ధ లింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

మాగనూరు, మార్చి 17 ప్రభాతవార్త: మాగనూరు మండలలోని నేరడుగం గ్రామంలో గల శ్రీ శ్రీ శ్రీ పశ్చిమాద్రి సంస్థాన విరక్తమఠం సిద్ధ లింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పంచమసిద్ధ లింగం మహాస్వామి ఆధ్వర్యంలో 14 జంటలకు ఉచిత సామూహిక వివాహాలు జరిపించారు. ఈ సామూహిక వివాహాలకు ముఖ్యఅతిథిగా మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అశోక్‌గౌడ్, మాజీ ఎంపిటిసి ఎల్లారెడ్డి,వివిధ పార్టీల నాయకులు అలాగే నేరడగం చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుంచి భక్తులు అధికంగా పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

ఉప్పునుంతల, మార్చి 17 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ముస్లిం సోదరులకు కొత్త యశోద ఫంక్షన్ హాల్ ప్రొ॥, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొత్త చిన్న జంగి రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును సోమవారం ఏర్పాటు చేశారు. ఈనెల రెండున ప్రారంభమైన రంజాన్ ఉపవాస దీక్షలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. స్థానిక ఈద్గాలో ముస్లిం సోద రులు నమాజ్ చేసిన అనంతరం ముస్లిం సోదరులకు ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు మజీద్ కమిటీ అధ్యక్షులు ఎంఎ గఫార్, ఇబ్రహీం, సయ్యద్,మహమ్మద్‌బురాన్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

టెన్ని కాయిట్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు

మక్తల్, మార్చి 17 ప్రభాతవార్త: ఇటీవల హన్మకొండలో జరిగిన రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు పాల్గొని తమ అసమాన ప్రతిభను కనబరిచారు. జిల్లాకు చెందిన ఎన్.శ్రీలత (ఉజ్జెల్లి) రాష్ట్ర స్థాయిలో మూడోస్థానం, ఆర్. స్వప్న (గుర్లపల్లి) నాలుగో స్థానం, కే.గాయత్రి (చిన్నపొర్ల) ఐదవ స్థానం, డి.అఖిల(మాగనూరు) రాష్ట్ర స్థాయిలో ఆరో స్థానంలో నిలిచినట్లు టెన్నికాయిట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. దీప,విశ్రాంత పిఈటి బి.గోపాలం తెలిపారు.ఈ సందర్భంగా సోమ వారం వారిని మక్తల్ పట్టణంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో డివైఎస్ఓ వెంకటేష్‌శెట్టి, సత్య ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు ఎల్ఇడి టివి వితరణ

ప్రభుత్వ పాఠశాలకు ఎల్ఈడీ టివి వితరణ చేస్తున్న దృశ్యం

చిన్న చింతకుంట, మార్చి17 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాలకు మండల కేంద్రానికి చెందిన రెడ్డి బీడీ యజమాని, వ్యాపారవేత్త సల్గుటి విష్ణువర్ధన్‌రెడ్డి రెండు లక్షల విలువతో కూడిన ఎల్ఈడి టీవీని మండల విద్యాధికారి మురళి కృష్ణకు అందజేశారు.అనంతరం ఈ సందర్భంగా ఎంఈఓ మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దే బాధ్యత ప్రభుత్వ ఉపాధ్యాయులపై ఉందని దాత విష్ణువర్ధన్ రెడ్డి ఎంఈఓకు సూచించారు. అనంతరం ఎల్ఈడి టీవీని ప్రారంభించారు.దాతను ఎంఈఓ,మండల విద్యా అభివృద్ధి కమిటీ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా భివృద్ధి కమిటీ కన్వీనర్ సల్గుటి సుధాకర్‌రెడ్డి, సభ్యులు వజీర్ బాబు,బత్తుల బాలరాజ్, బాలేష్‌గుప్తా,మాజీ కో ఆప్షన్ సభ్యులు మహమూద్,యాకోబ్,ప్రతాప్, ఖాజమైనుద్దీన్, కురువ శంకరయ్య,కాంతరెడ్డి,రిజ్వాన్,అహ్మద్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మట్టి రోడ్డు పనులను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్

మట్టిరోడ్డు పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

నారాయణపేట టౌన్, మార్చి17 ప్రభాతవార్త : నారాయణపేట మండలం కొల్లంపల్లి గ్రామంలో పొలాలకు వెళ్లే మట్టి రోడ్డు పనులను 19లక్షలతో ఎమ్మెల్యే డా. చిట్టెంపర్ణిక రెడ్డి మంజూరు చేసిన సోమవారం మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం అధికారులు, మాజీ జెడ్పీకోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ గౌస్, మాజీ ఎంపీటీసీ జనార్ధన్ గౌడ్, నాయకులుగ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు 25లోగా జీతాలు చెల్లించాలి

భూత్పూర్,మార్చి 17,ప్రభాతవార్త: హిందూవులు,ముస్లింలకు పెద్ద పండుగలైన రంజాన్,ఉగాదిలను దృష్టిలో ఉంచుకుని వివిధ శాఖలలో పనిచేసే ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 25న జీతాలు చెల్లించే ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర మైనార్టీ నాయకుడు మొహ్మద్ సాధిక్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ముస్లింలు నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేసి ఈ నెల 31న రంజాన్ పండుగ నిర్వహిస్తున్నారని, ఇదే విధంగా హిందూవులలో ముఖ్యంగా తెలుగువారికి నూతన సంవత్సర ఆరంభ దినంగా భావించే తెలుగు నూతన సంవత్సరాధి ఉగాదిని జరుపుతారని ఈ రెండు పండుగలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ ఉద్యోగులకు ఈ నెల 25లోగా ప్రభుత్వం జీతాలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

తల్లిదండ్రులను మించిన దైవం లేదు

◆ అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్

మద్దూర్, మార్చి 17 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని పెదిరిపాడు గ్రామంలో సోమవారం రోజు పీఎం శ్రీజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల పాద పూజ కార్యక్రమానికి నారాయణపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో తల్లిదండ్రుల తర్వాత ఎవరినైనా పూజించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నతమైన చదువులు చదివి తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆయనఅన్నారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ ఎంఈఓ బాలకిష్టప్ప పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులకు సత్వర న్యాయం: ఎస్పీ డి. జానకి

**మహబూబ్‌న

మా మామిడి తోట

- వనపర్తి జిల్లా మామిడి పంటకు ప్రసిద్ధి
- మామిడికాయకు రక్షణగా ఫ్రూట్ కవర్
- 82 వేల ఫ్రూట్ కవర్లు సప్లై
- 16 వేల ఎకరాలలో 7036 మంది రైతులు మామిడి సాగు

వీపనగండ్ల, మార్చి 17 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా మామిడి పంటకు పేరెన్నిక గల జిల్లాగా ప్రసిద్ధికెక్కినది మొత్తము ఈ జిల్లాలో మామిడి సాగు 16, 225 ఎకరాలలో సాగు అవుతున్నది అయితే ఇందుకుగాను వివిధ మండలాలలో గల రైతులు 7036 మంది సాగు చేస్తున్నారు. వివిధ మండలాల ప్రకారంగా సాగు చేస్తున్న రైతులు, భూమి పరిశీలిస్తే అమరచింత 75, మంది రైతులు 357 ఎకరాలలో, ఆత్మకూరు 231, మంది రైతులు 751 ఎకరాలలో, కొత్తకోట 208, రైతులు 503 ఎకరాలలో, మదనాపురం 86, మంది రైతులు 254 ఎకరాలలో, చిన్నంబావి 1043, మంది రైతులు కాగా 2366 ఎకరాలలో, పాన్‌గల్ మండల్ లో 10 11 ,మంది రైతులు 1823 ఎకరాల్లో, వీపనగండ్ల 2144 మంది రైతులు 5050 ఎకరాలలో, గణపురం 159, మంది రైతులు 411 ఎకరాల్లో, గోపాల్ పేట 260, మంది రైతులు 62 ఎకరాలలో, పెబ్బేరు 469. ఎకరాలలో 126 మంది రైతులు, పెద్దమందడి 150, మంది రైతులు 441 ఎకరాలలో, రేవల్లి 130 మంది రైతులు 272ఎకరాలలో, శ్రీరంగాపురం 315, ఎకరాలలో668 మంది రైతులు, వనపర్తి 394, మంది రైతులు 820 ఎకరాలలో, ఏదుల 326, మంది రైతులు 676 ఎకరాలలో, పంటలు సాగు చేస్తున్నారు. ఇక్కడ దిగుబడి మామిడి ఆశాజనకంగా వస్తున్నప్పటికీ రైతులు ఈ పంటపై ఎక్కువ మక్కువ చూపిస్తూ ఇక్కడ పండించినటువంటి పంటను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తూ ఉంటారు. అయితే ఈ జిల్లాలోని వీపనగండ్ల మండలంలోని మామిడి జిల్లాలోని అధికంగా 2144 మంది రైతులు 5050 ఎకరాలలో ఈ పంట సాగు చేస్తున్నారు.ఈ మండలంలో మామిడి పండ్లకు ప్రసిద్ధి గాంచింది. ఈ ప్రాంతంలోని పండు తీపిగా ఉంటుందని హైదరాబాద్ మార్కెట్లో ఎక్కువగా దీనిపై వ్యాపారస్తులు ఆసక్తిని కనబరుస్తారు ఇక్కడ కొనుగోలు చేసినటువంటి మామిడి తోట భారీ బంగినపల్లి అల్లిక రకరకాల మామిడిని విదేశాలకు ఎగుమతి చేస్తూ ఉంటారు. ప్రధానంగా ఇటీవల మార్కెట్‌లో ఫ్రూట్ కవరింగు కట్టినటువంటి మామిడికి ఎక్కువ రేటు రావడంతో రైతులు దానిపై ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుత దశలో మామిడి కాయ బాగా మార్కెట్‌లోకి వస్తున్న దశ అయితే ఇందులో ఫ్రూట్ కవరింగ్ కట్టని కాయకు ఫ్రూటు కవర్ కట్టినటువంటి కాయకు రేటు తేడాను పరిశీలిస్తే ఒక బాక్స్‌కు అందులో కేజీనుండి కేజీ పావు కాయ 16 నుండి 20 కేజీల వరకు పడతాయి అలాంటి బాక్సు దాదాపు 1500 రూపాయలు తేడాఉంటుంది దానికి 3200 నుండి 3600 వరకు రేటు పలుకుతుండగా అదే బాక్స్ రేటు ఫ్రూట్ కవరింగ్ లేనటువంటి కాయకు 1800 నుండి 2200 వరకు రేటు పలుకుతుంది అదేవిధంగా మామూలుగా కాయ మంగు కానీ ఇత రత్రా కొంత తేడా ఉన్నదానికి 1600 నుండి 1800 రూపాయల వరకు రేటు వ్యత్యాసం ఉంటుంది. ఈ రకంగా ఈ ప్రాంతంలోని మామిడికాయకు మార్కెట్‌లో రేటు విలువ ఈ రకంగా ఉండడం వల్ల ఇక్కడి రైతులు మామిడికాయకు ఫ్రూట్ కవరింగ్ చేయడానికి ఎక్కువగా ఆసక్తి చూపిస్తారు. అయితే ప్రభుత్వం ఉద్యానవన శాఖ ద్వారాఇప్పటికీ 22వేల ఫ్రూట్ కవర్లు సప్లై చేసినట్లు ఆ శాఖ అధికారి కృష్ణయ్య తెలిపారు. ఇంకా రైతులు వేరే ప్రైవేటు వ్యాపారులతో కొనుగోలు చేసి కవర్లు మామిడికాయకు కట్టడం జరుగుతుంది. ఈ రకంగా చూస్తే దాదాపుగా ఇప్పటికే విపరీతంగా కవర్లు మామిడికాయలకు కట్టడం జరుగుతుంది.అందులో ఒకరకంగా కవర్లపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. ప్రైవేటు లో దాదాపుగా 2 లక్షలకు పైగా కవర్లు తెప్పించుకొని కట్టినట్లు ఒక అంచనా ఉన్నది. అయితే ఇందులో కొన్ని కవర్లు పండు సైజు పెరగడంలో కొంత లోపం ఉన్నట్లు కూడా తెలుస్తుంది. అయితే ఈ కవర్ కట్టడంవల్ల పండు నాణ్యత రావడంతో పాటు కాయ లో పండుగ పండకుండా కాయ పై తేనె మంచు పడకుండా కాయ సైజు, తెల్లగా ఏర్పడడంతో పాటు కాయకు మంగు రాకుండా ఉంటుంది అని ఉద్యానవన శాఖ అధికారులు తెలుపుతున్నారు. ఈ రకమైనటువంటి నాణ్యత అయినటువంటి కాయకు ధరఎక్కువగా ఉంటుందని రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ విధంగా ఈ ప్రాంతంలోని మామిడికాయ ఏదైతే ఉందో దీనిపై రైతులకు ఇంకా సూచనలు చేస్తూ రేటు అనుకున్న పద్ధతిలో వస్తే మామిడి తోట్లపై రైతులు ఆసక్తికరపరుస్తూపంటలు పండించడానికి ఆలోచన చేస్తారు. అయితే ప్రధానంగా ఉగాది పండుగ తర్వాత మార్కెట్లోకి పెద్ద మొత్తంలో మామిడి కాయ వచ్చే అవకాశం ఉంది. ఈ దశలో ప్రస్తుతం ఉన్న రేటు నెల తర్వాత ఉండదు ఇందుకుగాను ప్రభుత్వము రైతుకు కానీ కౌలు రైతుకు కానీ టన్ను చొప్పున కొంత మేరకు రేటు ఇస్తే బాగుంటుందని రైతులు అభిప్రాయపడుతున్నారు.

మామిడి తోటకు కట్టిన ఫ్రూట్ కవరింగ్

మామిడికాయలకు ఫ్రూట్ కవర్ కట్టడం వల్ల కాయ నాణ్యత పెరుగుతుంది.. వేడిమి నుండి తట్టుకుంటుంది

వనపర్తి జిల్లాలో మామిడి తోటలు ఎక్కువగా ఉండటంవల్ల ఇక్కడ మామిడికాయ ఇతర దేశాలకు ఎగుమతి అవుతుందని ఉద్యానవన శాఖ అధికారి కృష్ణయ్య తెలిపారు. అయితే ప్రధానంగా మామిడికాయ నాణ్యత రేటు కావాలి అంటే మామిడికి అనేక రకాల తెగుళ్లు బారిన పడి రేటు తక్కువగా పోతు ఉండటం వల్ల రైతులు అనాసక్తి చూపిస్తున్నారు. అయితే మామిడికాయకు ఫ్రూట్ ప్రాసెసింగ్ కవర్ కట్టడం వల్ల నాణ్యత పెరగడంతో పాటు బంక తెగులు పండు ఈగ మంగు తదితర తెగుళ్ల బారిన నుండి రక్షణగా ఉంటుంది అని ఆయన తెలిపారు. అంతేకాక కవర్లో రెండు రకాలు ఉంటాయని పైన ఎర్ర కలర్‌లో ఉండడంవల్ల సూర్యరశ్మి కవర్ పై పడకుండా లోపల ఉన్న నల్ల కవర్ ద్వారా చల్లటి వాతావరణం కాయకు తగులుతుందని ఆయన తెలిపారు. దాని కారణంగా మామిడికాయ కలర్ మారడంతో పాటు నాణ్యత పెరుగుతుందని ఆయన అన్నారు. అంతేగాక వర్షాలు ఎక్కువ పడటం వల్ల గాలులు రావడం వల్ల కాయ రాలీ కింద పడుతుంది అలాంటి సందర్భంలో దెబ్బ తగలకుండా మెరుగ్గా ఉంటుంది దీని కారణంగా మార్కెట్‌లో కాయ రేటు కూడా పెరుగుతుంది అని ఆయన తెలిపారు. వనపర్తి జిల్లాలో ఈ సంవత్సరం కవర్ల వాడకం పెరిగిందని ఒక కవర్ కు రెండు 25 రూపాయల చొప్పున ప్రభుత్వ రేటు ఉండగా ప్రస్తుతం సబ్సిడీ పైన రూపాయి రెండున్నర పైసల చొప్పున రైతులకు అందిస్తున్నామని ఆయన తెలిపారు.

— కృష్ణయ్య, ఉద్యానవన శాఖ అధికారి

మామిడి రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వాలి

మామిడి రైతులు వనపర్తి జిల్లాలో ఎక్కువగా ఉండటం వల్ల వారు పండించినటువంటి పంటకు గిట్టుబాటు ధర ఒక బాక్స్ లెక్క 5 వేల రూపాయల చొప్పున ధర ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అయితే ఇటీవల గత సంవత్సరం నుండి రైతులు మామిడిపంట సరిగ్గా రాకపోవడంతో విపరీతమైనటువంటి మందులు పెట్టుబడులు పెట్టి నష్టపోతున్నారని ఈ సంవత్సరం కాస్త అక్కడక్కడ తోట్లు మెరుగ్గా ఉన్న ధర లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. మామిడి పంటపై ప్రభుత్వము దృష్టి సారించి రేటు పెంచవలసిన అటువంటి అవసరం ఉన్నదని ఆయన డిమాండ్ చేశారు. అయితే మామిడి రైతులకు ఉద్యానవన అధికారులు శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఆయన సూచించారు.

▶▶ డి బాల్ రెడ్డి, వనపర్తి జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు

ఫ్రూట్ కవర్ నాణ్యత వల్ల మామిడికాయకు రేటు ఉంటుంది

రైతు నక్క ఈశ్వర్ మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్లో ఫ్రూట్ కవర్ కట్టినటువంటి మామిడి కాయకు 3200 నుండి 3800 మధ్యలో ధర ఉంటుందని ఆయన తెలిపారు. అయితే ఫ్రూట్ కవర్ లేనటువంటి మామిడికాయకు 1600 నుండి 1800 రూపాయల వరకు పోతుంది. అని ఆయన తెలిపారు అయితే అనంతపురం ప్రాంతం మార్కెట్‌లో వచ్చేటటువంటి కవర్ ను తీసుకుంటే కాయ సైజు 40 రోజుల్లో తెంపడానికి వస్తే ప్రస్తుతం కడుతున్న కవర్లో 45 రోజులు అవుతుంది అని ఆయన తెలిపారు. కాబట్టి ఉద్యానవన శాఖ అధికారులు కవర్ల పై రైతులకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. మార్కెట్‌లో ఫ్రూట్ కవర్లు రకరకాలు వస్తున్నాయని వాటిలో నాణ్యత మైన కవర్లు ఏవో తెలియని పరిస్థితిలో రైతులు వాడుతున్నారని ఆయన తెలిపారు.

▶▶ నక్క ఈశ్వర్ , రైతు

ప్రణాళిక బద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు సాధ్యం

■ నాగర్‌కర్నూల్ డీఈఓ రమేష్ కుమార్

కల్వకుర్తి, మార్చి 17 ప్రభాతవార్త: 10వ తరగతి విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు సాధ్యమని, జీవితంలో పది ఫలితాలే కీలకమని నాగర్ కర్నూల్ డీఈఓ రమేష్ కుమార్ అన్నారు. సోమవారం చారకొండ మండలం జూపల్లి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి, వీడ్కోలు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు, సలహాలను పాటిస్తూ ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అనంతరం జూపల్లిలో కంప్యూటర్ ల్యాబ్‌లో శిక్షణ విధానాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ షర్ఫుద్దీన్, సభ్యులు జె.శ్రీనివాస్, ఎంఈఓ ఝాన్సీ రాణి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాలిక విద్యను బలోపేతం చేయడమే కేజీబీవీల లక్ష్యం : డీఈఓ

విద్యార్థినులకు ఫ్యాడ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 17 ప్రభాతవార్త: బాలికలు తమ ప్రతిభను పట్టుదల, నిరంతరం శ్రమ,దృఢ సంకల్పం పెంపొందించుకుంటే, జీవితంలో ఏ లక్ష్యమైన సాధించగలరని నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏరమేష్‌కుమార్ అన్నారు. సోమవారం తిమ్మాజీపేట మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ బాలిక విద్య ను, బలోపేతం చేయడమే కేజీబీవీల లక్ష్యమని, అందుకు అనుగుణంగానే జిల్లా కేజీబీవీల్లో చదు వుతున్న బాలికలు ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని, మరింత ప్రతిభను చాటేలా ఇలాంటి కార్యక్ర మాలను నిర్వహించడం ఎంతో అవసరమని అన్నారు.కస్తూర్బా పాఠశాలలో బాలిక విద్యాభివృద్ధికి పాఠశాలలుగా అభివృద్ధి చెందుతున్నట్లు డీఈఓ తెలిపారు. ప్రతి సంవత్సరం 100 శాతం ఫలితా లను సాధిస్తున్న ఈ కేజిబివి, ఈ ఏడాది కూడా అదే విజయాన్ని కొనసాగించాలని డీఈఓ ఆకాం క్షించారు. డీఈఓ తమ విద్యాభ్యాసం, సాధన అనుభవాలను విద్యార్థులతో పంచుకుంటూ, కలలు కనే ప్రతి ఒక్కరూ వాటిని నిజం చేసుకునే ధైర్యం, పట్టుదల కలిగి ఉండాలన్నారు. మీరు ఎక్కడి నుండి వచ్చారో కాదు, మీ లక్ష్యం ఎంత గొప్పదో, దాని కోసం ఎంత కృషి చేస్తున్నారో అదే నిజమైన విజయాన్ని నిర్దేశిస్తుందని అన్నారు. బాలికలు చదువులో మాత్రమే కాకుండా, క్రీడలు, శారీరక, విద్య, మౌళిక నైపుణ్యాల్లో కూడా అభివృద్ధి సాధించాలని డీఈఓ సందర్భంగా సూచించారు. ఇప్పటి తరం విద్యార్థులు ఫలితాల్లో తక్కువ మార్కులు వచ్చాయని, 10వ తరగతి, 12వ తరగతిలో విఫలమయ్యారని నిరాశకు లోనవ్వడం, మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఓటమిని స్వీకరించి, దాన్ని సవాల్‌గా తీసుకొని కృషి చేస్తే విజయాన్ని సాధించవచ్చని అన్నారు. పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినిలకు పెన్నులు, ప్యాడ్లను డీఈఓ అందజేశారు. పదో తరగతి పరీక్షలను మంచిగా రాసి పాఠశాలకు పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా కస్తూర్బా బాలిక విద్యాలయ విద్యార్థినిల సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలిక విద్యాభివృద్ధి అధికారిని శోభారాణి, టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు, మండల విద్యాధికారి సత్యనారాయణ శెట్టి, కేజీబీవీ ప్రత్యేక అధికారిని సుజాత, కేజీబీవీ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

సేవలు చేసే వారికి ఎల్లవేళలా అండగా నిలుస్తా

● అవోపా ప్రమాణ స్వీకారంలో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి

ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డిని సన్మానిస్తున్న అవోపా సంఘం నాయకులు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి17 ప్రభాతవార్త: పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడంలో మరియు సామాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వాములవుతున్న అవోప సేవా కార్యక్రమాలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి తెలిపారు. ఆదివారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని సాయిగార్డెన్‌లో జిల్లా అవోప కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు మలిపెద్ది శంకర్ అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్యవైశ్యులు సేవా కార్యక్రమాలలో అగ్రభాగాన ఉన్నారని అన్నారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి అవోప జిల్లా కార్యాలయ భవనానికి స్థలం కేటాయించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. రాష్ట్రస్థాయిలో అనేకమంది పేద విద్యార్థులకు అవోప ఆర్థిక సహాయం అందించడం హర్షనీయమన్నారు. తల్లి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన సౌభాగ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కూడా సేవలను విస్తృతం చేయడం జరుగుతుందని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం సహాయం చేస్తుందని స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలని ఆయన కోరారు. అవోప ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డిని శాలువాలతో సన్మానించి మెమోంటో బహుకరించారు. కార్యక్రమంలో ఆవోప నాయకులు తదితరులు ఉన్నారు.

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

వినతి పత్రం అందజేస్తున్న ఆశా వర్కర్లు

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

వినతి పత్రం సమర్పిస్తున్న ఆశా కార్యకర్తలు

ఆశా వర్కర్ల వినతి

◆ ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి : సిఐటియు నాయకులు

కల్వకుర్తి, మార్చి 17 ప్రభాతవార్త: ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కల్వకుర్తి తహసీల్దార్ కార్యాలయం ముందు సీఐటీయూ అనుబంధం ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేపట్టారు. ధర్నా కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 17 డిమాండ్లు గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంకు పలు మార్లు విన్నవించుకున్న సమస్యలు పరిష్కరించడానికి అధికారులు కానీ ప్రభుత్వం కానీ చర్యలు తీసుకోవడం లేదన్నారు. 2023 సెప్టెంబర్‌లో 15 రోజులు ఆశా వర్కర్స్ పనులు బంద్ చేసి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేపట్టారని, కోఠి వద్ద నిర్వహించిన సమ్మె సందర్భంగా హెల్త్ కమిషనర్ శ్రీనివాసరావుతో నిర్వహించిన చర్చల సందర్భంగా ఒక ఐఏఎస్ స్థాయి అధికారితో కమిటీ వేస్తామని,ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, అదేవిధంగా విధి నిర్వహణలో చనిపోతే రూ.50 లక్షల ఇన్సూరెన్స్, మట్టికరుసులకు రూ.50 వేలు ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ నెరవేరలేదని, అదేవిధంగా ఖచ్చితమైన వేతనం రూ.18 వేలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినప్పటికి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుండి పలు దఫాలుగా ఆశా వర్కర్స్ అనేక రూపాల్లో ఆందోళనలు చేపట్టారని కానీ ఏ ఒక్క సమస్య ఇప్పటివరకు పరిష్కారం కాలేదని అన్నారు.2, 3 సంవత్సరాల నుండి లెప్రసీ, సర్వేల డబ్బులు ఇప్పటికీ ఇవ్వలేదని వెంటనే పాత బకాయిలన్నీ చెల్లించి ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ ఇబ్రహీంకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు రఫిక సుల్తానా,కార్యదర్శి సుభద్ర, భాగ్యలక్ష్మి, అంజమ్మ,సరోజ,హుస్సేనమ్మ, శైలజ, సదాలక్ష్మి, హసీనా, చంద్రమ్మ, పర్వీన్ పాల్గొన్నారు.

వెల్దండ, మార్చి 17 ప్రభాతవార్త: ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు ఏఎన్ఎం ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, వెయిటేజ్ మార్కులు వెంటనే నిర్ణయించాలని కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను వెంటనే అమలుపరచాలని కోరుతూ తహసిల్దార్ కార్తీక్ కుమార్‌కు ఆశా కార్యకర్తలుసోమవారం వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు యాదమ్మ, వసంత, సుజాత, అనిత తదితరులు ఉన్నారు.

కొల్లాపూర్, మార్చి 17 ప్రభాతవార్త : కొల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లకు నెలకు రూ. 18 వేల వేతనం కల్పించాలనే డిమాండుతో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ జిల్లా కార్యదర్శి కళావతి, పిహెచ్‌సి పెద్దగుట్టపల్లి నాయకురాలు రాణి, వర్షిత, హసీనా, నీలమ్మ, శారద, శకుంతల, సుకన్య, సునీత, భాగ్యమ్మ కురువమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇటిక్యాల, మార్చి 17 ప్రభాతవార్త: సోమవారం సిఐటియు యూనియన్ కమిటీ పిలుపుమేరకు ఉమ్మడి మండల పరిధిలోని పనిచేస్తున్న ఆశా కార్యకర్తలు తహసిల్దార్ కార్యాలయం ముందు కొంతసేపు బైఠాయించి ధర్నా నిర్వహించి, తాహసిల్దార్ వీరభద్రప్ప వినతి పత్రాన్ని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు సుగుణ, సువార్తమ్మ, సలోని, రాజేశ్వరి, గోపాలమ్మ, నరసమ్మ, పద్మ, జ్యోతి, రాధా, మరియమ్మఆయా గ్రామాల ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

వినతి పత్రం అందజేస్తున్న ఆశా వర్కర్లు

మక్తల్, మార్చి 17 ప్రభాతవార్త: సోమవారం మక్తల్ తహసిల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలతో కలిసి ధర్నా నిర్వహించారు.కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు గోవిందమ్మ, అమీనా బేగం, యశోద, ఇందిరా, అనిత,పార్వతమ్మ,వెంకటలక్ష్మి, వెంకటమ్మ, సుజాత, పద్మ,లక్ష్మి, రసీదా బేగం పాల్గొన్నారు.

బిజినపల్లి, మార్చి 17 ప్రభాతవార్త: ఆశా వర్కర్లకు ఖచ్చితంగా 18 వేల వేతనం అమలు చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నమ్మ డిమాండ్ చేశారు. తహసిల్దార్ కార్యాలయం ముందు సోమవారం ఆశ వర్కర్స్ యూనియన్ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టి తహసిల్దార్ శ్రీరాములుకు వినతి పత్రం అందించారు. చెన్నమ్మ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు రూ.18 వేల వేతనం అమలు చేసేలా అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో సర్వే చేసిన లెప్రసీ, పల్స్ పోలియో పెండింగ్ డబ్బులను వెంటనే చెల్లించాలని ఆమె కోరారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్లతో పని చేయించుకొని డబ్బులు ఇవ్వకుండా పెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో చేసిన సర్వేల పైసలు ఇవ్వకుంటే ఇప్పుడు చేయాల్సిన లెప్రసి సర్వే చేయమని చెప్పడం సరైన నిర్ణయం కాదని ఆమె అన్నారు. గత 20 సంవత్సరాల నుండి ఆశలు ఎన్‌హెచ్ఎం స్కీముల్లో భాగంగా పనిచేస్తున్నారన్నారు. కరోనా లాంటి మహమ్మారి కాలంలో కూడా ముందు వరుసలో ఉండి ప్రజలకు సేవలుఅందించామని చెప్పారు. డబ్ల్యూహెచ్ఓసంస్థ ఆశా వర్కర్లకు గ్లోబల్ హెల్త్ లీడర్స్ అవార్డునుకూడా ఇచ్చిందన్నారు. ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు వసుంధర, కృష్ణవేణి జయమ్మ, అలివేల, పార్వతి, శ్రీదేవి, విజయ,లీలా,వెంకటమ్మ, భాగ్యమ్మ, తిరుపతమ్మ, కృష్ణవేణి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఉప్పునుంతల, మార్చి 17 ప్రభాతవార్త : వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఆశ కార్యకర్తలకు కనీస వేతనం రూ. 18 వేలు వర్తింపజేయాలని కోరుతూ సిఐటియు మండల కార్యదర్శి చింతల నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసిల్దార్ ప్రమీలకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు గెలువమ్మ, వెంకటమ్మ, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాగనూరు, మార్చి 17 ప్రభాతవార్త: ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మాగనూర్ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు మాట్లాడుతూ ఆశా వర్కర్లు గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులకు, బాలింతలకు, పిల్లలకు అనేక సేవలందిస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుటలో కీలక పాత్ర పోషిస్తున్నవెట్టి చాకిరీ చేయించు కుంటుందన్నారు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని వేసిన ఆశల సమస్యలు పరిశీలించి ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపే విధంగా చర్యలు తీసుకుంటామని ఆనాడు హామీ ఇచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు మేం అధికారంలో కొస్తే ఆశల సమస్యలు పరిష్కరించి పిక్స్డ్ వేతనం రూ. 18 వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గౌరమ్మ, పారిజాత అనంతమ్మ,పద్మ, సుగుణ, అనురాధ, సావిత్రమ్మ30 మంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పెబ్బేరు, మార్చి 17 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని హైదరాబాద్ కోటి కమిషనర్ ఆఫీస్ ముందు 2023లో వేల మందితో ధర్నా చేస్తే ఆ నాటి హెల్త్ డైరెక్టర్ రాష్ట్ర కమిటీతో చర్చలు జరిపారు. కొన్ని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు. అంగన్వాడీలకు శిక్షణ వేతనం 18000 చెల్లించాలని ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశలకు ఏఎన్ఎం పోస్టుల్లో ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని అదేవిధంగా ఆశా వర్కర్లకు 50 లక్షలుఇన్సూరెన్స్ చెల్లించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్, క్యాజువల్ సెలవులు, ఆరు నెలల మెడికల్ సెలవులు,ప్రసూతి సెలవులు అంతేగాక సర్వే సమయంలో మారాష్ట్ర కమిటీతో ఏదైతే ఒప్పందం చేసుకున్నారు. ఆ మాట ప్రకారం అన్ని అమలు చేయాలని కొత్త వేతనానికి అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఆశ వర్కర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు దేవమ్మ, ఆశ వర్కర్లు సుజాత ,నస్రియన్ బేగం, నాగమణి, శ్రీదేవ